టి-సాట్ టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

T-SAT NETWORK
THIS WEEK

జనవరి 2024
Vol. VI, Issue 2

















టి-సాట్

అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

నూతన సంవత్సర శుభాకాంక్షలు
2024

టి- సాట్ గత వార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి- సాట్ టైమ్స్ ఈ - మ్యాగజైన్ లో

టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

TSAT.TV
January 2024
Vol.6 Issue 2
http:softnet.telangana.gov.in



ఇ-మ్యాగజైన్

శ్రీలు పొంగిన జీవగడ్డయి... పాడు సుమ్మిది చెల్లెలా! అని రాయప్రోలు సుబ్బారావు అన్నట్టుగ మనుష్యులకు, ఇతర ప్రాణికోటికి అరణ్యాలే పట్టుగొమ్మలు. మహర్షులు జంతువులను ప్రేమించి, వాటితో సహజీవనం చేస్తే, నాటి రాజులు జంతువులను వేటాడుతూ, అడవులను ధ్వంశం చేస్తూ పాలన చేసేవారు. జీవజాతులకు నిలయమైన అరణ్యాలు అత్యంత పవిత్రమైనవి. పురాతన ఈజిప్షియన్ విజ్ఞానం "పాపిరస్" పై వ్రాయబడింది. ఇది వృక్షసంపదను నరికి కాగితపు గుజ్జుగా మార్చగల సాధనం. ఈజిప్షియన్ వేత్తలు దీన్ని ప్రాచీన యుగంలోనే కనుగొన్నారు. ఈ విధానం మధ్యయుగాల నుండి పాశ్చాత్య దేశాల వరకు ప్రజ్వరిల్లింది. తాత్వికుడు బెర్ట్ రాండ్ రస్సెల్ అన్నట్టుగా దైనందిన వార్తాపత్రికలను ముద్రించడం కోసం వేలవేల ఎకరాల అరణ్యసంపదను దినచర్యగా ధ్వంసం చేస్తున్నాం. కాని వార్తా పత్రికలను తిరిగి అరణ్యాలుగా మార్చగల సాధనం మానవాళికి లేదు. హైందవజ్ఞానులు మాత్రం ప్రకృతిని ధ్వంసం చెయ్యడానికి అంగీకరింపక కేవలం తాళపత్రాలకే పరిమితమైనారు. వేదాలు లిఖితములు కాదు. కేవలం గానం చేయబడినవి. వేదాలు నోటి మాటగా తండ్రి నుండి కొడుకుకు, గురువు నుండి శిష్యునికి పరంపరాగతంగా భూతలంపై వ్యాప్తి చెందడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. అందుచేతనే కాబోలు, మౌఖిక విద్యకు, ఛందస్సుకు, విద్యను వ్యాప్తి చేసే గురుపరంపరకు, భారతదేశంలో తరతరాలుగా అమితమైన ప్రాధాన్యత ఉన్నది. కాబట్టే రస్సెల్ మాటలను మరోసారి గుర్తుచేసుకుందాం!




- సిఈవో టి-సాట్

@shaileshreddi

- దేశాభివృద్ధికి మహిళలే కీలకం: యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్
- మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాలి: దేవయ్య అరికెళ్ళ
- పూర్వప్రాథమిక విద్య: మంచి అలవాట్లను నేర్చుకుందాం
- ఉపాధ్యాయ నియామక పరీక్షల కోసం టి-సాట్ శిక్షణా పాఠాలు
- గ్రూప్ 2 పోటీ పరీక్షల కోసం ప్రత్యేక అవగాహన తరగతులు
- అక్టోబర్ 2023 జాతీయ అంశాలు కరెంట్ అఫైర్స్ లో మీ కోసం
- ఔత్సాహిక యువత కోసం ప్రవేశాలు, ఉద్యోగాల వివరాలు
- ఆరోగ్యమిత్ర: ఫిజియోథెరపీ చికిత్సల పై డాక్టరుతో ముఖాముఖి
- పురుషుల మానసిక ఆరోగ్యం పై విశ్లేషించిన మనోమిత్ర
- వచ్చే వారం టి-సాట్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాలు

దేశాభివృద్ధికి మహిళలే కీలకం: యుజిసి చైర్మన్



దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం. జగదీశ్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన 25వ స్నాతకోత్సవంలో జగదీశ్ కుమార్ మాట్లాడుతూ ఓడీఎల్ మరియు ఆన్లైన్ విద్య దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తున్నదని అన్నారు. పిల్లలు ప్రతిభావంతులైతే వారి కుటుంబాలు కూడా ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందుతాయని, తద్వారా దేశం కూడా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని అన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువస్తున్నదని కొనియాడారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సీతారామా రావు మాట్లాడుతూ దూరవిద్య ద్వారా 31, 729 మంది వివిధ కోర్సులలో ఉత్తీర్ణులయ్యారని, ఇందులో 148 మంది ఖైదీలుండడం విశేషమని అన్నారు. స్నాతకోత్సవంలో ఉన్నత విద్యా విభాగంలో సేవలందించిన విద్యావేత్త వీఎస్ ప్రసాద్ కు డాక్టర్ ఆఫ్ లెటర్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి. రవీందర్, ఈసీ మెంబర్లైన టి-సాట్ సీఈఓ శైలేష్ రెడ్డి, మిగతా సభ్యులు పాల్గొన్నారు.

DR BRAOU SPECIAL

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం. జగదీశ్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం డా.....

Continued on page 1

TSCPCR SPECIAL

తన మొదటి సమావేశంలోనే, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సమస్య గురించి మన తెలంగాణా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రస్తావించిన సంగతి తెలిసిందే.....

Continued on page 2

WD & CW

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా పూర్వప్రాథమిక విద్య డిజిటల్ పాఠాలు ప్రసారమవుతున్న సంగతి విదితమే. ప్రతీ ....

Continued on page 3

CURRENT AFFAIRS

అభ్యర్థి ప్రతిభను సమగ్రంగా అధ్యయనం చేయడానికి పోటీపరీక్షల్లో కరెంట్ అఫైర్స్ ప్రశ్నల ద్వారా ప్రయత్నిస్తారు. ప్రస్తుతం సంభవించిన పరిణామాలతో వివిధ సబ్జెక్టులకు.

Continued on page 6

MANOMITHRA

పితృస్వామ్య వ్యవస్థ అని పేరు పడిన ఈ వ్యవస్థలో పురుషుల ఆధిపత్యంతో పాటు అనేక బాధ్యతలు కూడా ఉంటాయి. బ్రెడ్ విన్నర్ గా, తండ్రిగా, కుటుంబ యజమానిగా, సంపాదన...

Continued on page 7



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET


T-SAT టైమ్స్ E-Magazine from T-SAT NETWORK

చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 25

- యేసుక్రీస్తు పుట్టినరోజు, దీనిని క్రైస్తవులు క్రిస్మస్ గా జరుపుకుంటారు
- పూర్వ భారత ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జన్మదినం – 1924
- విషాదం నేపథ్యంలో నవ్వులు పండించిన హాస్యనటుడు చార్లీచాప్లిన్ మరణం – 1977
- స్వతంత్ర భారత్ కు తొలి, తుది భారతీయ గవర్నర్ జనరల్, రాజాజీ మరణం – 1972
- ప్రముఖ కవి, తెలుగులెంక బిరుదు పొందిన తుమ్మల సీతారామమూర్తి జననం – 1901
- నౌషాద్ (హిందీ చిత్ర సంగీత దర్శకుడు) పుట్టినరోజు – 1919
- ఐ సి చాకో జన్మదినం (సంస్కృత పండితుడు) – 1875
- జి.పి. సిప్పీ (షోలే చిత్ర నిర్మాత) వర్ధంతి - 2007
- భారతీయ విద్యావేత్త మరియు రాజకీయవేత్త, భారతరత్న మదన్ మోహన్ మాలవ్యా జననం – 1861




మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాలిः దేవయ్య అరికెళ్ళ



తన మొదటి సమావేశంలోనే, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సమస్య గురించి మన తెలంగాణా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సమస్యను కూకటివేర్లతో సహా నిర్మూలన చేయాలని అధికారులను ఆదేశించడం కూడా జరిగింది. దీనికోసం అన్ని వ్యవస్థలు, సమాజం, స్వచ్ఛంద సంస్థలు అన్ని కలిసి పని చేయవలసి ఉంటుంది. ఇప్పటికే ఆల్కహాల్ వినియోగం ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నది. అక్కడితో ఆగకుండా ఇపుడది మాదక ద్రవ్యాల వినియోగం వైపు కూడా మళ్ళింది. ఇది వరకు మెట్రో నగరాలకే పరిమితం అనుకున్న వీటి వినియోగం గంజాయి రూపంలో, చీప్ డ్రగ్స్ రూపంలో గ్రామాలకు, చిన్న పట్టణాలకు, విద్యాలయాలకు చేరిందని నివేదికలు చెబుతున్నాయి. అందుకే ఇదొక అత్యవసర పరిస్థితిగా భావించి అన్ని వ్యవస్థలు యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయి. అందులో భాగంగా చిన్న పిల్లల మీద మాదక ద్రవ్యాల వినియోగ ప్రభావం ఎలా ఉంటుంది? వారిని వీటికి దూరంగా ఎలా ఉంచాలి? పేరెంట్స్ తీసుకోవాలిసిన జాగ్రత్తలు ఏమి? ఉపాధ్యాయులు తీసుకోవాలిసిన జాగ్రత్తలు ఏమిటి? ఫార్మసీ షాపుల్లో సాధారణ మందుల నెపంతో ఏ ప్రమాదకరమైన మందులు చలామణిలోకి తెస్తున్నారు? లాంటి అనేక విషయాల మీద అవగాహన కలిగించడానికి బాలల హక్కుల కమీషన్ సభ్యులు దేవయ్య అరికెళ్ళ మన స్టూడియోకి వచ్చారు.

చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 26

- బాక్సింగ్ డే
- మేరీ క్యూరీ మరియు పియరీ క్యూరీ రేడియంను కనుగొన్నారు – 1898
- భారత 9 వ రాష్ట్రపతి శంకర దయాళ్ శర్మ మరణం – 1999
- బాబర్ మరణ వార్షికోత్సవం – 1530
- తెలుగు సినిమా నటి సావిత్రి మరణం – 1981
- ప్రోగ్రామబుల్ కంప్యూటర్ ఆవిష్కర్త చార్లెస్ బాబేజ్ జననం – 1791
- భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) స్థాపన - 1925



"తెలియని వారు తెలిసినవారి నుండి తప్పక నేర్చుకోవాలి." – ప్లేటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 27



- అంతర్జాతీయ ద్రవ్య నిధిని ఏర్పాటు చేశారు – 1945
- మీర్జా గాలిబ్ (కవి) జన్మదినం – 1797
- ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ జననం – 1822
- ప్రోఫుల్లా కుమార్ జెనా పుట్టినరోజు (ప్రముఖ ఇంజనీర్) – 1931
- జాతీయ గీతం జనగణమన ను మొదటిసారి కలకత్తాలో కాంగ్రెసు సభల్లో పాడారు – 1911
- పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో రావల్పిండిలో ఎన్నికల ర్యాలీ తర్వాత ఆత్మాహుతి దాడిలో హత్యకు గురయ్యారు – 2007

పూర్వప్రాథమిక విద్య: మంచి అలవాట్లను నేర్చుకుందాం



మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా పూర్వప్రాథమిక విద్య డిజిటల్ పాఠాలు ప్రసారమవుతున్న సంగతి విదితమే. ప్రతీ రోజు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రసారమవుతున్న కార్యక్రమాలలో ఈ వారం 417 నుండి 421 భాగాలు ప్రసారమయ్యాయి. ఈ డిజిటల్ పాఠాలు పిల్లందరిని ఆకట్టుకోవడమే కాదు వారు ప్రత్యక్షంగా పాల్గొనేలా చేస్తున్నాయి. తెలుగు, ఆంగ్లం మరియు హిందీ భాషలలో పిల్లలతో చేయిస్తున్న ప్రార్థనతో పాటు మిగతా ఎపిసోడ్లలో ఇంటిచుట్టూ ఉండే పరిసరాల గురించి పరిజ్ఞానాన్ని కలిగిస్తూ, పరిశుభ్రత మరియు మంచి అలవాట్లను ఎలా అలవరచుకోవాలో నేర్పించారు. డిశంబరులో వచ్చే కార్యాచరణలో భాగంగా అంకెల గురించి కృత్యాలను నేర్పించగా, పోదాం రండి పోదాం అంటూ సంభాషణలో భాగంగా పాటలను వినిపించారు. ఆంగ్లం మరియు తెలుగు అక్షరాలను నేర్పించారు. అంతేకాదు కథలను వినిపించారు. ముఖ్యంగా బొమ్మలకు రంగులు అద్దడం, అక్షరాల ఆకారాలను వివిధ వస్తువులతో పేర్పించడం నేర్పించారు.

WD & CW

- 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక – విద్య డిజిటల్ పాఠాలు (Part – 417)
- 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక – విద్య డిజిటల్ పాఠాలు (Part – 418)
- 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక – విద్య డిజిటల్ పాఠాలు (Part – 419)
- 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక – విద్య డిజిటల్ పాఠాలు (Part – 420)

చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 28




- భారత జాతీయ కాంగ్రెస్ దినోత్సవం – 1885
- భారత పారిశ్రామికవేత్త ధీరుభాయ్ అంబానీ జననం – 1932
- భారత పారిశ్రామికవేత్త రతన్ టాటా పుట్టినరోజు – 1937
- సుమిత్ర నందన్ పంత్ (హిందీ కవి) మరణం – 1977
- మొట్టమొదట నెప్ట్యూన్ గ్రహాన్ని పరిశీలించిన ఖగోళ శాస్త్రవేత్త గెలీలియో – 1612
- భారత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ జయంతి – 1932

"సందేహం తిరస్కారం కాదు, శక్తివంతమైన సాధనం. చరిత్ర అందుకు సాక్ష్యం." – వాల్టర్ ఎం. మిల్లెర్ జూనియర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET


చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 29

- డబ్ల్యు సి బెనర్జీ జన్మదినం – 1844
- మంజిత్ బావా (ప్రఖ్యాత చిత్రకారుడు) మరణం – 2008
- కన్నడ రచయిత మరియు కవి కుప్పళ్ళి వెంకటప్ప పుట్టప్ప జననం – 1904
- అగ్నిహోత్రమ్ రామానుజ థాతాచారియర్ మరణం (ప్రఖ్యాత వేద పండితుడు) – 2008
- హిందీ సినిమా నటుడు, నిర్మాత మరియు రాజకీయ వేత్త రాజేష్ ఖన్నా జననం – 1942
- సినీ రచయిత పింగళి నాగేంద్రరావు జననం – 1901
- రామానంద్ సాగర్ (చిత్ర దర్శకుడు, నిర్మాత మరియు రచయిత) జననం – 1917



ఉపాధ్యాయ నియామక పరీక్షల కోసం టి-సాట్ శిక్షణా పాఠాలు

టీఆర్టీ అభ్యర్థుల కోసం టి-సాట్ నెట్ వర్క్ ఛానల్స్ సెప్టెంబర్ 21వ తేదీ నుంచి ప్రత్యేకంగా గైడెన్స్ పాఠాలను ప్రసారం చేస్తుంది. డిసెంబర్ ఇరవై ఐదో తేదీ సోమవారం నుంచి డిసెంబర్ 31వ తేదీ ఆదివారం వరకు రోజూ సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ గైడెన్స్ పాఠాలు ప్రసారమయ్యాయి. సోషల్ స్టడీస్ విభాగంలో భాగంగా హిస్టరీకి సంబంధించి ఆర్యులనాగరికత, ఇక్ష్వాకులు, సంఘం యుగం, రాష్ట్ర కూటులు-డిల్లీ సుల్తానులు, బ్రిటీష్ వారిపై తిరుగుబాట్లు, యూరోపియన్ ల రాక, మరాఠా యుద్ధాలు-ముఖ్యమైన గవర్నర్ జనరల్స్, గ్రీకు-రోమ్ నాగరికతల గురించి నిపుణులు పద్మారెడ్డి సమగ్రంగా వివరించారు. గణితశాస్త్రం మెథడాలజి సబ్జెక్టుకు సంబంధించి సీసీఈ-నిరంతర ప్రణాళికల గురించి నిపుణులు సురేష్ కుమార్ సమగ్రంగా వివరించారు. బయాలజీకి సంబంధించి జీవప్రపంచం-కణం-కణజాలాలు, జీవశాస్త్రం-ప్రాధమికశాఖల గురించి నిపుణులు సమగ్రంగా వివరించారు. గణితశాస్త్రంలో భాగంగా సమితులు, ఆల్జీబ్రా-పాలినామియల్స్, ఆల్జీబ్రా-క్వాడియాటిక్ ఈక్వేషన్స్, సింపుల్ ఈక్వేషన్స్, లైన్ యాంగిల్స్ గురించి నిపుణులు ఆర్.ఎల్.ఎన్. మూర్తి అవగాహన కల్పించారు.



TS TRT GUIDANCE 2023

HISTORY	GUPTA YUGAM 1
MATHS METHODOLOGY	CCE - 01 (NIRANTARA SAMAGRA MULYAN..)
MATHS	ANKAGANITHAMU -2
HISTORY	ARYANS CIVILIZATION
MATHS METHODOLOGY	CCE - 02 (NIRANTARA SAMAGRA MULYA..)
MATHS	SETS -01 (SAMITHULU)
HISTORY	IKSHVAKULU, SANGAMA YUGAM
BIOLOGY	JEEVAPRAPANCHAM (LIVING WORLD) - I
MATHS	SETS -02 (SAMITHULU)
HISTORY	RASTRAKOOTULU-DELHI SULTANULU
BIOLOGY	JEEVAPRAPANCHAM (LIVING WORLD) - II
MATHS	ALGEBRA - POLYNOMIALS -PART-1
HISTORY	BRITISH VYATIREKA TIRUGUBATLU - 1857
BIOLOGY	KANAM-KANAJALALU-1

"మట్టికి విత్తు, విత్తుకి మట్టి ఎంత అవసరమో మనిషికి జ్ఞానం అలా. జ్ఞానం అంటే తాదాత్మ్యత చెందడం." – పాలో కోయెల్హో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation..

MATHS	ALGEBRA - 2 QUADRATIC EQUATIONS
HISTORY	EUROPIANLA RAAKA
BIOLOGY	KANAM-KANAJALALU-2
MATHS	SIMPLE EQUATIONS

గ్రూప్ 2 పోటీ పరీక్షల కోసం ప్రత్యేక అవగాహన తరగతులు




టీఎస్పీస్సీ నిర్వహించే గ్రూప్–2 ఉద్యోగాలకు పోటీ పడే అభ్యర్థుల కోసం టి–సాట్ ప్రసారం చేస్తున్న గైడెన్స్ పాఠాలకు మంచి ఆదరణ లభిస్తోంది. జనవరి 6, 7 తేదీలలో జరగాల్సి ఉన్న పరీక్షలు ప్రస్తుతానికి వాయిదా వేశారు. పరీక్ష ఎప్పుడు జరుగుతుందనేది త్వరలో తేదీలు ప్రకటిస్తామని ప్రభుత్వం తెలిపింది. డిసెంబర్ ఇరవై ఐదో తేదీ సోమవారం నుంచి డిసెంబర్ 31వ తేదీ ఆదివారం సాయంత్రం ఎనిమిది గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ప్రసారమైన గ్రూప్–2 పాఠాలను చూద్దాం. సోషియాలజికి సంబంధించి మనుషుల అక్రమ రవాణా, చైల్డ్ లేబర్ డిజేబులిటి, వృద్ధులు–వెట్టి, చేనేత దుస్థితి, జోగిని– దేవదాసి వ్యవస్థ గురించి నిపుణులు శ్రవణ్ శ్రీరామ్ సమగ్రంగా వివరించారు. ఇంగ్లీష్ సబ్జెక్ట్ కు సంబంధించి బేసిక్ ఇంగ్లీష్ గురించి నిపుణులు శ్రీనాధాచారి సమగ్రంగా అవగాహన కల్పించారు. జనరల్ సైన్స్ జనరల్ ఎవేర్నెస్ కు సంబంధించి బయోడైవర్సిటీ, లోహాలు లక్షణాల గురించి లక్ష్మయ్య, చంద్రం, శ్రీనయ్యలు సమగ్రంగా అవగాహన కల్పించారు. గ్రూప్–2 పొలిటికల్ సైన్స్ కు సంబంధించి ఇండియన్ కానిస్టిట్యూషన్, ప్రాధమిక హక్కుల గురించి వి. చైతన్యదేవ్ అవగాహన కల్పించారు.

TSPSC GROUP 2 GUIDANCE

SOCIOLOGY	MAHILALA PAI HIMSA
SCIENCE	GADIYARAMU
SOCIOLOGY	HUMAN TRAFIKING-CHILD LABOUR-P1
SCIENCE	BIODIVERSITY
SOCIOLOGY	CHILD LABOUR-DISABILITY
SCIENCE	KALAMU DURAMU
SOCIOLOGY	AGED-VETTI
SCIENCE	LOHALU LAKSHANALU
SOCIOLOGY	CHENETHA DUSTHITHI
POLITICAL SCIENCE	SAILENT FEATURES OF CONSTIT-1
SOCIOLOGY	JOGINI & DEVADASI
POLITICAL SCIENCE	CONSTITUTION - 2

చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 30

- ఇరాక్ మాజీ అధ్యక్షుడు, సద్దామ్ హుసేన్ ను ఉరితీసారు – 2006
- ప్రముఖ శాస్త్రవేత్త డా.విక్రం సారాభాయ్ మరణం – 1971
- డాక్టర్ రఘువీరా ఆచార్య జన్మదినం (ప్రపంచ ప్రఖ్యాత ఓరియంటల్ భాషా శాస్త్రవేత్త) – 1902
- తెలంగాణ సమస్యపై శ్రీకృష్ణ కమిటీ నివేదిక సమర్పించింది – 2010
- కె. జి. కన్నబీరన్ మరణ వార్షికోత్సవం (ప్రముఖ పౌర హక్కుల కార్యకర్త) – 2010



కె. జి. కన్నబీరన్

"ఖచ్చితమైన మీ అంచనాలను సవాలు చేయడానికి ఇతరులను ఆహ్వానించండి." – డోనెల్లా హెచ్. మెడోస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

- చంద్రలేఖ (ప్రఖ్యాత నర్తకి) మరణం – 2006
- తెలుగు సినిమా నటుడు చిత్తూరు నాగయ్య మరణం – 1973
- ఐక్యరాజ్య సమితి మొదటి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ మరణం – 1968
- అమెరికన్ ప్రొఫెషనల్ గోల్ఫ్ క్రీడాకారుడు టైగర్ వుడ్స్ పుట్టినరోజు – 1975
- ఆధ్యాత్మికవేత్త భగవాన్ రమణ మహర్షి జయంతి – 1879



కరెంట్ అఫైర్స్ – అక్టోబర్ 2023 – జాతీయం



అభ్యర్థి ప్రతిభను సమగ్రంగా అధ్యయనం చేయడానికి పోటీపరీక్షల్లో కరెంట్ అఫైర్స్ ప్రశ్నల ద్వారా ప్రయత్నిస్తారు. ప్రస్తుతం సంభవించిన పరిణామాలతో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పూర్వ పర అంశాలను ప్రశ్నించడం ఈ మధ్య ఎక్కువగా జరుగుతుంది, అందుకు అనుగుణంగా టి-సాట్ నెట్వర్క్ తన కరెంట్ అఫైర్స్ కార్యక్రమాలను రూపొందిస్తుంది. ఈవారం ప్రసారమైన జాతీయ అంశాల కార్యక్రమంలో అక్టోబర్ లో జరిగిన నేషనల్ గేమ్స్ వివరాలు, కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన నూతన స్కీముల వివరాలు, న్యాయవ్యవస్థ డిజిటలైజేషన్ కోసం ఏఏ సంస్థల మధ్య ఒప్పందం జరిగింది, ఇండియా మొబైల్ కాంగ్రెస్, రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం, 3డి ప్రింటింగ్ తో నిర్మించిన మొదటి భవనం విశేషాలు, నరేంద్రమోది రాసిన పాట, జీఐ ట్యాగ్ పొందిన పలు అంశాలు తదితర సమాచారంతో ఈ కార్యక్రమం తయారైంది.

CURRENT AFFAIRS

- NOVEMBER 2023 - IMPORTANT DATES - 01
- NOVEMBER 2023 - IMPORTANT DATES - 02
- NOVEMBER 2023 - PERSONS IN NEWS - 01
- NOVEMBER 2023 - PERSONS IN NEWS - 02
- NOVEMBER 2023 - REGIONAL ISSUES - 01
- NOVEMBER 2023 - REGIONAL ISSUES - 02

ఔత్సాహిక యువత కోసం ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం

ప్రవేశాలు

- ఐఐటీ గాంధీనగర్ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కాగ్నిటివ్ సైన్స్) ప్రోగ్రామ్ లో ప్రవేశాలు
- హైదరాబాద్ లోని నిక్ మార్ ఫుల్ టైం ఆన్-క్యాంపస్ పీజీ ప్రోగ్రాంలో ప్రవేశాలు

ఉద్యోగాలు

- హైదరాబాద్ లోని సాలార్ జంగ్ మ్యూజియంలో క్యూరేటర్, డిప్యూటీ క్యూరేటర్, అకౌంటెంట్, సీనియర్ ఫొటోగ్రాఫర్, గ్యాలరీ అసిస్టెంట్, ఎంటీఎస్ పోస్టులు
- స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) లిమిటెడ్ లో స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో భాగంగా మేనేజ్మెంట్ ట్రైనీ (టెక్నికల్) పోస్టులు
- అగర్తలాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) లో ఆసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు
- నోయిడాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఆంట్రప్రెన్యూర్షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్మెంట్- ఒప్పంద ప్రాతిపదికన పోస్టులు

"మీరు నేర్చుకుంటున్న కొలదీ మీ జ్ఞానం పెరుగుతూనే ఉంటుంది." – ఇమ్రాన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

- పట్నాలోని డెవలప్మెంట్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్– ఫ్యాకల్టీ పోస్టులు
- న్యూ ఢిల్లీ లోని ఫార్మాస్యూటికల్స్, అండ్ మెడికల్ డివైజెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (పిఎంబీఐ) – పోస్టులు
- ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రీజియన్ల లోని ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ శాఖలలో 250 మంది అప్రెంటిస్ శిక్షణ
- ముంబయిలోని మాజ్ గావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ డిప్లొమా/గ్రాడ్యుయేట్ విభాగాలలో అప్రెంటిస్ ఖాళీలు
- స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) లిమిటెడ్ లో సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్, మేనేజర్ పోస్టులు
- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్– సోషల్ సైన్సెస్ విభాగంలో తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు
- సీఎస్ఐఆర్ పరిధిలోని సంస్థల్లో ఖాళీల భర్తీకి నిర్వహించే కంబైన్డ్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఎగ్జామినేషన్ (సీఏఎస్ఈ) – 2023 నోటిఫికేషన్ విడుదల.
- అహ్మదాబాద్ లోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) ఒప్పంద ప్రాతిపదికన టీచింగ్ ఖాళీలు
- విజయనగరంలోని జిల్లా వైద్యారోగ్య అధికారి కార్యాలయం– ఒప్పంద ప్రాతిపదికన విజయనగరం జిల్లాలోని ప్రభుత్వాసుపత్రులలో స్టాఫ్ నర్స్ పోస్టులు
- బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ పోస్టులు
- సికింద్రాబాద్ ఆర్మే పురం – ఆర్మీ పబ్లిక్ స్కూల్ లో పీజీటీ, టీజీటీ, పీఆర్ టీ, ప్రీ ప్రైమరీ టీచర్స్, హెడ్ మిస్ట్రెస్ పోస్టులు
- ఫుట్ వేర్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ లో టెక్నికల్ స్టాఫ్ పోస్టులు

పురుషుల మానసిక ఆరోగ్యం పై విశ్లేషించిన మనోమిత్ర



పితృస్వామ్య వ్యవస్థ అని పేరు పడిన ఈ వ్యవస్థలో పురుషుల ఆధిపత్యంతో పాటు అనేక బాధ్యతలు కూడా ఉంటాయి. బ్రెడ్ విన్నర్ గా, తండ్రిగా, కుటుంబ యజమానిగా, సంపాదన కోసం, కుటుంబ పోషణ కోసం దూర దేశాలకు వెళ్ళే మైగ్రంట్ గా, యుద్ధానికి వెళ్ళే సైనికుడిగా ఇలా అనేక సంక్లిష్టమైన రంగాలలో తన పాత్ర ఉంటుంది. దానికి తోడు పురుషుడు తన భావోద్వేగాలను బయటకు తెలపకూడదు అనే ఒక చెడు సాంస్కృతిక నిబంధన కూడా వారిపై ఉంటుంది. అతని పురుషత్వం ఒక బలమైన మనిషిగా చిత్రించగలుగుతుంది. అందువలన తాను తన భావోద్వేగాలను అణుచుకుని ఉండవలసి రావడం, పంచుకునే దారి దొరకపోవడం వలన అనేక మానసిక సమస్యల బారిన పడడమే కాదు మద్యానికి బానిసలవుతున్నారు, ఇంకా కొంతమంది తమ జీవితాలను చాలించుకునే ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారు. మహిళలతో పోలిస్తే పురుషుల ఆత్మహత్యలే ఎక్కువగా ఉండటం, వారి మానసిక ఆరోగ్య పరిస్థితి ఎంత ప్రమాదంలో ఉందో చెప్పకనే చెబుతుంది. అందుకే భావోద్వేగాలకు, జండర్ కి సంబంధం లేదు అనే అవగాహన పెంచి పురుషులు కూడా తమ మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ ఐశ్వర్య కృష్ణ ప్రియ, మనోమిత్ర కార్యక్రమం ద్వారా టి-సాట్ ప్రేక్షకులకు అవగాహన కలిపించారు.

ఆరోగ్యమిత్రః ఫిజియోథెరపీ చికిత్సలు



సహజంగా కొన్నిరకాల జబ్బులు, నొప్పులకు శస్త్ర చికిత్స, మందులు లేకుండా చేసే చికిత్సను ఫిజియోథెరపి ద్వారా నిర్వహిస్తామని సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆర్తీ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో డాక్టర్ ఆర్తీరెడ్డి మాట్లాడుతూ మోకాలు, భుజం, సయాటికా, పక్షవాతం కండరాలు పట్టుకోవడం, న్యూరోలాజికల్, కార్డియోవాస్కులర్ రెస్పిరేటరీలకు ఫిజియోథెరపి ద్వారా చికిత్స అందిస్తామన్నారు. అలాగే చిన్నపిల్లలకు, వెన్నెముక గాయాలకు, నాడీ వ్యవస్థ లోపాలకు, శ్వాసకోశ రుగ్మతలు, స్పాండిలోసిస్ వ్యాధులకు వేడినీటితో, చల్లనినీటితో వారి నొప్పిని తగ్గించే ప్రక్రియ చేపడతామన్నారు. పక్షవాతం వచ్చినవారి వయస్సు తీవ్రతను బట్టి 2 నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని క్రమంగా వారి నడకలో స్పష్టత వస్తుందని వివరించారు. పెద్ద వయస్సువారికి కౌన్సిలింగ్ ప్రక్రియ, బెడ్ పై ఉన్నవారికి ఫిజియోథెరపితో వారివారి పనులు చేసుకోనే వీలు ఫిజియోథెరపి చికిత్స ద్వారా వీలౌతుందన్నారు. డాక్టర్లు ఫిజియోథెరపి చికిత్సను సూచించినా లేదా నొప్పులకు తమను సంప్రదించినా రోగిని బట్టి వారికి నివారణ చర్యలు చేపడతామన్నారు. చలకాలంలో చలి తీవ్రతకు కొందరిలో వచ్చే ముఖంలో మార్పులకు, చెవి సమస్యలకు స్టిమిలేషన్ ప్రక్రియ చేస్తామన్నారు. శ్వాసకోశ సమస్యకు కొందరికి స్పైరోమీటర్, బెలూన్స్, స్ట్రాలతో నీటిని పిల్చడం లాంటి చికిత్సలతో నయం చేస్తామని సూచించారు.

"అడపాదడపా తెలుసుకోవాలనుకున్నా నా చరణాలు మాత్రం స్థిరమైన ప్రగతిని కోరుకుంటున్నాయి." – హెన్రీ డేవిడ్ తోరేయు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET